<u>GIVE A TRAINING ON BIRTH AND DEATH CRS SOFTWARE:</u>





పురపాలక సంఘు కార్యాలయము
నరసాపురం.తేది.30-11-2016

## ప్రెస్ నోట్

**జనన, మరణాలలో క్రొత్త విధానం**

ఇక పై జనన మరణాలను సివిల్‌రిజిష్ట్రేషన్ సిస్టం(సి.ఆర్.ఎస్.)లో నమోదు చేయాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖకార్యాలయ ప్రతినిధి లక్ష్మి సూచించారు.నరసాపురం పురపాలక సంఘు భవనములో బుధవారం పట్టణంలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బందికి అవగాహన కల్పించారు.01-12-2016 వ తేది నుండి ఈసివిల్‌రిజిష్ట్రేషన్ సిస్టం(సి.ఆర్.ఎస్.)లో జనన,నిర్జీవ జనన మరియు మరణ నివేదికలను తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారా పంపించాలని ప్రభుత్వ ఆదేశాలను తెలిపియున్నారు.దీనికి సంబంధించి ప్రతి హాస్పిటల్‌కు కేటాయించిన యూజర్ ఐ.డి.,పాస్‌వర్డ్ ద్వారా లాగిన్ అయి ఫారం1 మరియు ఫారం 2 న జననము,నిర్జీవ జననము,మరణములను ఆన్‌లైన్ నందు నమోదు చేసి అనంతరము వచ్చిన రశీదులను పురపాలక సంఘు కార్యాలయమునకు పంపాలని సూచించారు.పురపాలక సంఘు కమీషనర్ శ్రీ పి.రమేష్ మాట్లాడుతూ ఈ నూతన విధానాన్ని అన్ని ప్రైవేటు ఆసుపత్రి వైద్యులు తప్పక పాటించాలని ఆదేశించారు.ఈ సాఫ్ట్‌వేర్ లో ఆన్‌లైన్ చేయడం ద్వారా జనన,మరణ ధృవీకరణ పత్రాలను సులువుగా ఆన్‌లైన్‌లో ఎక్కడినుండైనా తీసుకోవచ్చని తెలిపియున్నారు. దీని ద్వారా ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందగలవని తెలిపియున్నారు.ఈ కార్యాక్రమములో అసిస్టెంటు స్టాటిస్టికల్ ఆఫీసరు డి.వి.సత్యానారాయణ,హెల్త్ అసిస్టెంటు ఎమ్.వి.ఎస్.ప్రసాదరావు,బి.రమణ పాల్గొన్నారు.ఈ కార్యక్రమమునకు నరసాపురం ప్రైవేటు ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

30/11/16
కమీషనరు
నరసాపురం పురపాలక సంఘము